జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ **వార్త** తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ **వార్త** తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - వర్కింగ్ ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 7-12-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 186 పేజీలు: 8 వెల : రూ.7


# మర్డర్



* శ్రీకూర్మంలో పాత కక్షలతో కత్తులు, కర్రలతో దాడి * ఒకరి మృతి, మరో ఇద్దరికి గాయాలు
* అదుపులోకి ఎనిమిది మంది * భూవివాదాలే హత్యకు కారణం?

**శ్రీకూర్మంలో శుక్రవారం రాత్రి ఏడు గంటలైంది. రెడ్డికవీధికి చెందిన కొందరు కత్తులు, కర్రలు పట్టుకుని బస్టాండ్ వద్ద ముగ్గురిపై విచక్షణరహితంగా దాడి చేశారు. అక్కడున్న వారంతా ఆ ఘటనను చూసి ఒక్కసారిగా భయాందోళనకు గురై పరుగులు తీశారు. కొద్దిసేపటికి దాడి చేసిన వారంతా అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికులు అక్కడికి వెళ్లి చూసేసరికి ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు గాయాలపాలయ్యారు. రెండేళ్ల కిందట ఇదే ఊరిలో గార వైస్ ఎంపీపీ బరాటం రామశేషు హత్యకు గురికాగా, ప్రస్తుతం మళ్లీ హత్య జరగడంతో శ్రీకూర్మం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.**

**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 6(వార్త):** గార మండలంలోని శ్రీకూర్మం రెడ్డిక వీధికి చెందిన ఉప్పాడ రాజేష్ (38) శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో అదే ప్రాంతానికి చెందిన రాము, అతని భార్య సరోజినితో కలిసి బస్టాండ్ వైపు వెళుతున్నారు. అదే సమయంలో ఆ వీధికి చెందిన మరో వర్గం కర్రలు, కత్తులతో వీరిపై దాడి చేశారు. ఈ ఘటనలో రాజేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. రాము తల, కాళ్లకు, సరోజినికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి ఇద్దరినీ 108 అంబులెన్సులో రిమ్స్‌కు తరలించారు. మృతుడు రాజేష్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ సీహెచ్ వివేకానంద, సీఐ పైడపునాయుడు, ఎస్ఐ రెల్ల జనార్దనరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. భూవివాదాల కారణంగానే హత్య జరిగినట్టు గుర్తించినట్టు డీఎస్పీ తెలిపారు. దాడికి సంబంధించి గురయ్య, భాస్కర్, రమేష్, లోకేష్, గుజ్జు లక్ష్మణ, కొయ్య సాయి, గుజ్జు శ్రీనులను ప్రాథమికంగా నిందితులుగా గుర్తించామన్నారు. కాగా, శ్రీకూర్మం రెడ్డిక వీధికి చెందిన రెండు వర్గాల మధ్య కొన్నేళ్ల కిందటి నుంచి భూవివాదం నడుస్తోంది. ఇరువర్గాలు కూడా ఒకరిపై ఒకరు కేసులు కూడా పెట్టుకున్నారు.



# గురుకుల విద్యార్థి.. ఆత్మహత్య



* ఆత్మహత్యగా భావిస్తున్న అధికారులు * మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు,
* ఎస్ఎంపురం పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఎన్ఆర్

**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 6(వార్త):** ఎచ్చెర్ల మండలంలోని ఎస్ఎంపురం బాలుర గురుకుల పాఠశాల లో పదో తరగతి చదువుతున్న ముద్దాడ దిలీప్ (15) పాఠశాలలోనే ఉరిపోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. దిలీప్ జలుమూరు మండలం పర్ణాం మాకివలసకు చెందినవాడు. దిలీప్ మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. వివరాల్లోకి వెళితే.. ప్రతిరోజూ నాలుగున్నర గంటలకే పాఠశాల ప్రిన్సిపాల్ గణస్వామి పదో తరగతి విద్యార్థులకు పాఠాలను బోధించేందుకు వస్తుంటారు. శుక్రవారం ఉదయం కూడా ప్రిన్సిపాల్ యథాతథంగా బోధనా విధులకు హాజరుకాగా అదే సమయంలో దిలీప్ కనిపించలేదు. దీంతో తోటి విద్యార్థులను దిలీప్ గురించి ప్రిన్సిపాల్ ప్రశ్నించగా మాకు తెలియదని వారు బదులిచ్చారు. ఎక్కడ ఉన్నాడో తీసుకురావాలని ప్రిన్సిపాల్ చెప్ప డంతో వారు గురుకులం మొత్తం వెదికారు. డార్మిటరీ వద్ద ఇనుప ఊచకు ఉరిపోసుకొని ఉండడాన్ని విద్యార్థులు గమనించి ప్రిన్సిపాల్‌కు సమాచారం అందించారు. వెంటనే ప్రిన్సిపాల్ గణస్వామి.. దిలీప్ తల్లిదండ్రులతో పాటు ఉన్నతాధికారులు, పోలీసులకు కూడా ఈ విషయాన్ని తెలియజేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హుటాహుటిన పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులు, విద్యార్థులను ఈ సంఘటనపై అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం ఆర్డీవో సాయిప్రత్యూష, జిల్లా విద్యాశాఖాధికారి తిరుమలచైతన్య, తహశీల్దార్ సింహాచలం, మండల విద్యాశాఖాధికారి వున్నయ్య, జేఆరపురం సీఐ అవతారం, ఎస్ఐ సందీప్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. దిలీప్ ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లారు. సమగ్ర విచారణ జరిపి తల్లిదండ్రులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. ఆత్మహత్యకు పాల్పడ్డ దిలీప్ తల్లి లక్ష్మీ, వాసుదేవరావులు కన్నీరుమున్నీరవ్వగా, వారిని ఎమ్మెల్యే ఓదార్చారు. దిలీప్ మృతిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం దిలీప్ మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు.

## నివేదిక ఇవ్వండి

ఎచ్చెర్ల మండలం ఎస్. ఎం. పురం సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థి గురువారం అర్ధరాత్రి ఉరి పోసుకొని మరణించడంపై జిల్లా అధికారులు సత్వర నివేదిక అందించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం ఆదేశాలు జారీ చేశారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ విద్యార్థి మృతిపై పూర్తి దర్యాప్తు జరపాలన్నారు.

# ఇదేమి శిక్షణ

* విద్యార్థులపై ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థ నిర్వాహకుడి దాడి
* సోషల్ మీడియాలో వీడియో వైరల్
* ఏడాది కిందట జరిగిన ఘటన వెలుగులోకి
* ఫిర్యాదు చేసిన బాధితులు
* డీఎస్పీ వివేకానంద నేతృత్వంలో విచారణ
* పోలీసుల అదుపులో సంస్థ నిర్వాహకుడు



**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 6 (వార్త):** ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థ నిర్వాహకుడు బీవీ రమణ దారుణాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. విద్యార్థులకు సైనిక శిక్షణ పేరిట వేధిస్తున్న తీరు అందరినీ కలచివేస్తోంది. ఏడాది కిందట జరిగిన ఓ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సామాజిక మాధ్యమాల్లో ఆ వీడియో హల్‌చల్ చేసింది. ఈ వీడియో చూసిన ప్రతిఒక్కరూ రమణపై ధ్వజమెత్తుతున్నారు. ఈ సంస్థలో శిక్షణ పొందుతున్న ఐదుగురిపై గత ఏడాది డిసెంబర్ 23న నిర్వాహకుడు బీవీ రమణ అతిక్రూరంగా చితకబాదాడు. దీన్ని వీడియో కూడా తీశాడు. ఈవీడియో ఏడాది తర్వాత సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. కొందరు విద్యార్థులు ఈ వీడియోను ఎక్స్ వేదికగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు పంపించి రమణపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి మంత్రి స్పందించారు. తక్షణం సంస్థ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం వన్‌టౌన్ పోలీసులకు ఈ ఘటనపై ఓ బాధితుడు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ ఎస్ఐ ఎం.హరికృష్ణ కేసు నమోదు చేశారు. శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద విచారణ చేపట్టారు. రమణ పోలీసుల అదుపులో ఉన్నట్టు సమాచారం.



# హెూంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యం

* నీతి నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలి * నూతనోత్తేజంతో మెరుగైన సేవలు అందించండి * ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి
* ఘనంగా 62వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవం

5లో

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బీమా పథకం రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**పోలాకి, డిసెంబర్ 6(వార్త):** ప్రభుత్వం కల్పిస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారిణి రవీంద్ర భారతి అన్నారు. శుక్రవారం ఆమె గొల్లలవలస రైతు సేవాకేంద్రంలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. అర్హులైన రైతులందరికీ బీమా సౌకర్యం వర్తిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిరంజీవి, ఏఏ పావని, రైతులు సింహాచలం, అప్పన్న, సత్యం, రమణ, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# సొండిపూడి హైస్కూల్‌ను అభివృద్ధి చేస్తా

**మందస, డిసెంబర్ 6(వార్త):** జిల్లా స్థాయిలో సొండిపూడి హైస్కూల్‌కి ప్రత్యేకమైన స్థానం ఉందని, ఆ పాఠశాలను మరింత ప్రోత్సహిస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందస మండలం సొండిపూడి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.85 లక్షలతో నిర్మించిన అదనపు భవనాలను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఏ మూలన క్రీడలు, క్విజ్ పోటీలు, సైన్సు ఎగ్జిబిషన్లు జరిగినా సొండిపూడికి స్థానం ఉంటుందన్నారు. ఈ పాఠశాల అదనపు భవనాలకు రూ.15 లక్షలు మంజూరు చేస్తామన్నారు. అన్ని పాఠశాలలు ఇదే తీరుగా ముందుకుపోవాలని ఆకాంక్షించారు. సొండిపూడి హెచ్ఎం బి.సుందర్‌సాల్మన్‌కు అభినందనలు తెలిపారు.



ఈ సందర్భంగా చిన్నారులు వేసిన పిరమిడ్లు, థింసా నృత్యాలు, తప్పెటగుళ్ల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీడీవో పైల సూర్యనారాయణ, ఎంఈఓ ఎం.లక్ష్మణరావు, సర్పంచ్ సీహెచ్.నళిని, ఎంపీటీసీ సభ్యురాలు దడ్డ దమయంతి, ఉపాధ్యాయులు ఎస్.అప్పారావు, నగిరి కరుణాకర్, ఎస్ఎంసీ చైర్మన్ తలగాన మాకమ్మ, నాయకులు సీహెచ్ లక్ష్మీనారాయణ, అవుగాన ఈశ్వరరావు, నగిరి విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

### తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో అలరించిన..

# వెంకటేశ్వర డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 6(వార్త):** తిరుచానూరు పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇచ్ఛాపురానికి చెందిన వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారుల కూచిపూడి నృత్యాల ప్రదర్శన భక్తులను అలరించాయి.

ఈ కార్యక్ర మం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగింది. చిన్నారులకు చక్కటి అవకాశాన్ని అందించిన యాజ మాన్యానికి, నాట్యచార్య ఏలేశ్వరపు శ్రీనివాసులు మాస్టర్(కూచిపూడి, కృష్ణా జిల్లా)కి చిన్నారుల తల్లితండ్రుల తం ˘ఫున అకాడమీ అధ్యక్షుడు చిన్నా గురుస్వామి, జయలక్ష్మి దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్ర మంలో నాట్యగురువు శృతి పట్నాయక్, శైలు, జయలక్ష్మి, శ్వేత, జాగృతి, ప్రీతి, కుసుమ, మధు, శ్రీజ్వాల, స్రవంతి, శ్రీ దీక్షిత, జైత్రీ, తనుశ్రీ, హారిసాయి దీక్షిత సౌమ్య, సేనాపతి శాన్విక, సేనాపతి నికిత, శోభన, పల్లవి, కావేరి, సంజన రాహిత్య, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కళాకారులను టీటీడీ వారు సత్కరించి, లడ్డూ ప్రసాదాన్ని అందించారు.

# ఉపాధి పనులు కల్పించకపోవడంపై పీడీకి ఫిర్యాదు



**పోలాకి, డిసెంబర్6(వార్త):** ఉపాధి కూలీలకు పూర్తిస్థాయిలో పనులు కల్పించడం లేదని సామాజిక తనిఖీలో వెల్లడైనట్లు సామాజిక తనిఖీ పర్యవేక్షణ అధికారి డీఆర్పీ నవీన్ తెలిపారు. ప్రియాగ్రహారం గ్రామపంచాయతీలో మూడు రోజులు సామాజిక తనిఖీ నిర్వహణలో భాగంగా జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు.

2023-24 ఆర్థిక సంవత్సరంలో 648 కుటుంబా లకు పని కల్పించినట్లు తెలిపారు. కేవ లం 114 కుటుంబాలకే వంద రోజుల పనికల్పించడంతో వేతనదారుల నుంచి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. కనీసం 50 శాతం వేతనదారులకు వంద రోజులు పని కల్పించకపోవడాన్ని జిల్లా ఉపాధి పథకం అధికారి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఇందుకు సాంకేతిక, క్షేత్ర సహాయకులు బాధ్యులని అన్నారు. జాబ్‌కార్డుల మంజూరు గూర్చి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తనిఖీలో వెల్లడైందని తెలిపారు. కూలి విషయంలో కచ్చితంగా పే స్లిప్పులు ఇవ్వాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాడి వెంకటేష్, ఇంజనీరింగ్ అసిస్టెం ట్ నవీన్, మండల కంప్యూటర్ ఆపరే టర్ వాసుదేవరావు, క్షేత్ర సహాయకులు రమేష్, వీఎస్ఏ వరప్రసాదరావు, ఆవాస ప్రాంతాల నుంచి వేతనదా రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని జంతువు దాడి.. 25 గొర్రె పిల్లల మృతి

**పలాస, డిసెంబర్ 6(వార్త):** పలాస మండలం నీలావతి గ్రామ సమీప తోటల్లో మాకన్నపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు కొన్ని రోజులుగా మందలు వేస్తున్నారు. గురువారం సాయంత్రం వంటకు అవసరమైన సరుకులు తెచ్చేందుకు గ్రామానికి వెళ్లగా గుర్తు తెలియని జంతువు దాడి చేసి సుమారు 25 గొర్రె పిల్లలను పొట్టన పెట్టుకున్నాయి. గ్రామం నుంచి తిరిగి వచ్చిన గొర్రెల కాపరులు మద్దిల లచ్చయ్య, సాలిన కామయ్య, దాసరి ఆదినారాయణ వాటిని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు.

## ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్స్ డే



**వంగర, డిసెంబర్ 6(వార్త):** వంగర మండలం ఎం.సీతారాంపురంలోని జిల్లా పరిషత్ పాఠశాల, రుషింగి, తలగాం తదితర పాఠశాలను శుక్రవారం ఎంఈవో పి.ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపడుతున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని ప్రతి ఒక్క పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించాలన్నారు. ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంఘీభావ ర్యాలీ విజయవంతం చేయాలి



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 6(వార్త):** బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న సంఘీభావ ర్యాలీకి అనుమతి ఇవ్వాలని ఆ సంఘ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు వారు సీఐ ఎం.చిన్నంనాయుడుకు వినతిపత్రం అందజేశారు. స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం నుంచి గోర్జి వీధి, రథం వీధి, పంజా వీధి, హాస్పిటల్ రోడ్డు మీదుగా బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన చేపడతామని చెప్పారు. దీనిని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పాక తులసీదాస్, సదాశివుని శ్రీనివాస్, వీకే ప్రసాద్, రాంప్రసాద్ మాస్టర్, మాటూరి సూర్యారావు, లోపింటి సత్యం, రంగారావు, మోహన్, జయకృష్ణ వెంకట్, దుర్యోధన, ఆసి మోహన్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మౌలిక సదుపాయాలు

**మందస, డిసెంబర్ 6(వార్త):** కూటమి ప్రభుత్వం హయాంలో మౌలిక సదుపాయాలు కల్పించబడుతున్నాయని పలువురు అన్నారు. మందసలోని సాయిబుల కాలనీ, శ్మశానానికి సిమెంట్‌రహదారి నిర్మాణం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. ఎన్నో ఏళ్లుగా నిరాదరణకు గురైన ఈ ప్రాంతం కూటమి ప్రభుత్వం హయాంలో అభివృద్ధి చెందుతోందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని, మందస మండలం అభివృద్ధి పథాన నడుస్తుందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ పండా, తెలుగుదేశం పార్టీ నాయకులు డుంకురు తిరుపతి, రాజాన మహేశ్, మందస సర్పంచ్ ప్రతినిధి చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, పంచాయతీ ఈవో బమ్మిడి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## పూర్వ విద్యార్థుల కలయికకు హాజరుకండి

**శ్రీకాకుళం, డిసెంబర్ 6(వార్త):** శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో శనివారం జరగనున్న పూర్వ విద్యార్థుల సమావేశానికి కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థినులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యచంద్రరావు కోరారు. ఈ పూర్వ విద్యార్థినుల కమిటీకి ప్రెసిడెంట్‌గా డాక్టర్ ఎంఆర్ జ్యోతి ఫ్రెడరిక్, ఎస్.ఉమామహేశ్వరి, వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్వీఎస్.ఎల్. పూర్ణిమ, సెక్రటరీగా విజయకుమారి, జాయింట్ సెక్రెటరీగా ఎమ్ చంద్రకుమారి వ్యవహరిస్తారన్నారు. ఈ సమావేశం ఉదయం పదిగంటలకు కళాశాలలోని సెమినార్ హాలు నందు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళా కళాశాల, 'ఫ్యామిలీ లవర్స్ సొసైటీ శ్రీకాకుళం' వారు సంయుక్తంగా "కెపాసిటీ బిల్డింగ్ ఫర్ ఉమెన్" అనే కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారని తెలిపారు.



## 3.30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణ లక్ష్యం

**శ్రీకాకుళం / కోటబొమ్మాళి, డిసెంబర్ 6(వార్త):** జిల్లాలో ఈ ఏడాది మూడు లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ ఖాన్ తెలిపారు. నిమ్మాడ, రావిపాడులలో పౌరసరఫరాల సీఎంఆర్ డెలివరీ పాయింట్ గోదాంను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మొత్తం మీద 24 పౌరసరఫరాల గోదాములు ఉన్నాయని, మిల్లుల నుండి తయారైన బియ్యాన్ని సేకరించి సీఎంఆర్ పాయింట్ల ద్వారా గోదాముల్లో నిల్వ చేస్తామన్నారు. నిమ్మాడ నుంచి బియ్యం సేకరణ ప్రారంభిస్తున్నామన్నారు. మిల్లర్లంతా లక్ష్యాలు చేరుకోవడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, జిల్లా పౌర సరఫరాల అధికారి జి.సూర్యప్రకాష్‌రావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ టి.వేణుగోపాల్, సహాయ మేనేజర్ శ్రీనివాసరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కె.హరివరప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, కోరాడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీపై రుణాలు




**వంగర, డిసెంబర్ 6(వార్త):** మేకలు, గొర్రెలు, పందులు, నాటుకోళ్లు పెంపకందారులు 50 శాతం సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని వెటర్నరీ ఏడీఈ బి.జయప్రకాశ్ కోరారు. శుక్రవారం వంగర ఎఫ్‌పీఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎఫ్‌పీఓ ద్వారా లేదా వ్యక్తిగతంగా బ్యాంకు అనుసంధానం ద్వారా నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా 50 శాతం సబ్సిడీతో రుణం పొందడానికి అవకాశం ఉందన్నారు. ఈ రుణాలు రూ.20 లక్షల నుండి కోటి రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఏసీ చిరంజీవి మాట్లాడుతూ భూమిలో నీటి సదుపాయం ఉన్న రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్స్ ఏపీఎంఐపీ ద్వారా 90 శాతం సబ్సిడీతో అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇవి కావాల్సిన 200 మంది రైతులను గుర్తించి రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించాలని ఏపీఎం తదితర సిబ్బందికి సూచించారు. సమావేశంలో ఉనుకూరు వెటర్నరీ డాక్టర్ వేగిరెడ్డి రాములు, ఏపీఎం టి.మంగమ్మ, ఎల్‌సీ ఏపీఎం కె.హేమలత, పాల్గొన్నారు.

## హరిపురంలో నేడు మెగా రక్తదాన శిబిరం

**మందస, డిసెంబర్ 6(వార్త):** మందస మండలంలోని హరిపురంలో ఈ నెల 7న మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు శ్రీపవనపుత్ర సేవాసంస్థ ప్రతినిధి మజ్జి భాస్కరరావు తెలిపారు. పలాస ఎంఎస్‌పి గౌతు శిరీష ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. హరిపురంలోని శాతవాహన విద్యాసంస్థలో జరిగే ఈ కార్యక్రమంలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా అందజేస్తా మన్నారు. సంస్థ 6వ వార్షికోత్సవం సందర్భంగా జరిగే రక్తదాన శిబిరాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

## పాతకోటలో కొట్లాట

**మందస, డిసెంబర్ 6(వార్త):** మందస మండలంలోని బుడారిసింగి పంచాయతీలో గల పాతకోట గ్రామంలో శుక్రవారం రాత్రి కొట్లాట జరిగింది. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు భగవాన్బస్వాల్, బుయ్య తుంబనాథం, మహిళలు గాయపడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ కార్యకర్తలు దాడి చేశారని బాధితులు ఆరోపించారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు వారు తెలిపారు.



# స్వయం శక్తి సంఘాలు ఆర్థికాభివృద్ధి చెందాలి



**పోలాకి, డిసెంబర్ 6(వార్త):** స్వయం శక్తి సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ పీడీ పెద్దింటి కిరణ్‌కుమార్ అన్నారు. పోలాకి వెలుగు కార్యాలయంలో జరిగిన డ్వాక్రా సంఘాల సమావేశంలో ఆయన శుక్రవారం పాల్గొని మాట్లాడారు. మహిళలు స్వయంశక్తిగా కృషి చేసి వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

ప్రతి కుటుంబంలో మహిళ వ్యాపారవేత్తగా ఎదగాలని ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. మహిళలు తయారు చేస్తున్న వస్తువులను అంతర్జాలం ద్వారా మార్కెట్ సదుపాయం కలిగించేటట్లు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిపారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఈ కామర్స్ ద్వారా వినియోగదారుడుకు అందేటట్లు ఒక వేదిక ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అందుకు మండల మహిళా సమైక్య ద్వారా అభివృద్ధి చెందాలని మహిళా సంఘం వ్యాపారం చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అంతకు ముందు ఆయన అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ కొండలరావు, ఏపీఎం రాజారావు, అధ్యక్షులు వెంకటలక్ష్మి, శిమ్మ లక్ష్మి, సీసీలు ఎల్వీ బసవ రాజు, పలువురు డ్వాక్రా సిబ్బంది, వీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదుకుంటాడనుకుంటే..అందని లోకాలకు..!

**-వలస కూలీ కుటుంబంలో విషాదం -రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన తల్లిదండ్రులు-మందస చేరిన సాయి మృతదేహం**

**మందస, డిసెంబర్ 6(వార్త):** రెక్కాడితే కానీ, డొక్కాడని కుటుంబం. తల్లిదండ్రులు హైదరాబాదులో కూలీలుగా పని చేస్తారు. కన్నవారి కష్టాల్లో పాలుపంచుకోవాలని, చిన్న వయస్సులోనే మేకలను కాస్తూ.. ఆ కుమారుడు తన వంతు సాయం చేస్తున్నాడు. కానీ, విధి వంచించింది. తల్లిదండ్రుల నుంచి కుమారుడ్ని వేరు చేసి, అందని లోకాలకు తీసుకెళ్లింది.

మందస పట్టణంలోని కంచమయి కాలనీకి చెందిన దట్టి లోకేష్, లక్ష్మి దంపతులు కాయకష్టం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి సాయి అనే ఒకే కుమారుడు ఉన్నాడు. అందరికీ సాయపడుతూ.. చిన్న వయస్సు నుంచే గొర్రెలు, మేకలను కాస్తూ.. తల్లిదండ్రులకు ఆర్థికంగా తోడయ్యాడు. ఎవరూ ఏ పని చెప్పినా, కాదనకుండా చేస్తూ ఉంటూ అందరి తలలో నాలుకగా మారాడు. గురువారం మందసలో జరిగే ఓ వివాహానికి మెళియాపుట్టి మండలంలో గల బంధువులను తీసుకు రావాలని చెప్పడంతో ద్విచక్రవాహనంపై వెళ్లాడు. బంధువులను మందసకు తీసుకువస్తుండగా.. ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 18 ఏళ్లు కూడా నిండని సాయితో పాటు 8వ తరగతి చదువుతున్న ముగడ మనీషా(12) అనే విద్యార్థిని అక్కడికక్కడే మరణించింది. మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా చిధ్రమయ్యాయి. సంఘటనా స్థలానికి పదుల సంఖ్యలో స్థానికులు మందస నుంచి తరలివెళ్లారు. సాయి, మనీషా మృతదేహాలకుపాతపట్నంలో పోస్టుమార్టం జరుగగా, శుక్రవారం సాయి మృతదేహాన్ని మందసకు తీసుకు వచ్చారు. హైదరాబాదులో ఉన్న సాయి తల్లిదండ్రులు హుటాహుటిన మందస చేరుకున్నారు. ఆదుకుంటాడని ఆశించిన కుమారుడు అందని లోకాలకు వెళ్లిపోవడంతో వారి రోదన ఆపడం ఎవరి తరమూకాలేదు. కాగా, సాయి అంత్యక్రియలు బంధువులు, స్నేహితులు, స్థానికుల అశ్రునయనాల మధ్య జరిగాయి.



దట్టి సాయి(ఫైల్ ఫొటో)

# భూ సమస్యలు పరిష్కరిస్తాం




**వంగర, డిసెంబర్ 6(వార్త):** భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వంగర మండల ప్రత్యేక అధికారి సీఈవో సత్యనారాయణ, డిప్యూటీ కలెక్టర్ జోసెఫ్ తెలిపారు. శుక్రవారం వారు అరసాడ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల భూ సమస్యలు ఈ సదస్సుల్లో వెంటనే పరిష్కరిస్తారని చెప్పారు. ఈ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.ధర్మరాజు, డిప్యూటీ తహసీల్దార్ రెడ్డి గంగాభవాని, హరి రమణారావు, సర్వేయర్ నాగేశ్వరరావు, ఆర్ఐ రామారావు వీఆర్వోలు పాల్గొన్నారు.



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 6(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధి పురుషోత్తపురంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరి, కౌన్సిలర్ పత్రి తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# నేడు రాజాంలో ఎమ్మెల్యే మురళి పర్యటన



**రాజాం, డిసెంబర్ 6(వార్త):** మాజీ మంత్రి, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శనివారం రాజాంలో పర్యటించనున్నారు. ఉదయం 9గంటలకు పొగిరి ప్రభుత్వ హైస్కూల్‌లో జరిగే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో పాల్గొంటారు. అనంతరం పార్టీ నాయకులతో సమా వేశమవ్వనున్నారు. కార్యక్రమాలకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కార్యాలయ వర్గాలు తెలిపాయి.




**పలాస, డిసెంబర్ 6(వార్త):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సభ శుక్రవారం బొడ్డపాడులో ప్రజా సంఘాల నాయకత్వంలో జరిగింది. ఈ సభకు పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పత్రి దానేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేడంగి చిట్టిబాబు మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులు, రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ వెనుకబడిన తరగతుల కోసం అనేక చట్టాలను చేశారన్నారు. కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్కా కిష్టయ్య మాట్లాడుతూ సనాతన ధర్మం పేరిట దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న సామాజిక దాడులను ఖండించాలని, రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని కోరారు. టీచర్స్ డెమోక్రటిక్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోత ధర్మారావు మాట్లాడుతూ దేశం కోసం అంబేద్కర్ అనేక త్యాగాలను చేశారన్నారు. సనాతన ధర్మం పేరిట జరుగుతున్న అన్ని రకాల దోపిడీని ప్రశ్నించాలని యువతకు సూచించారు. దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కగార్ ఆపరేషన్ పేరిట ఆదివాసీలపై జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని, జీవించే హక్కును కాపాడాలని, బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో దళిత, బహుజన వాదులు దుర్యోధన మాస్టారు జోగారావు మాస్టారు గంగా రావు మాస్టారు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు వంకల మాధవరావు, పీవోడబ్ల్యు జిల్లా నాయకులు కుసుమ, ప్రజా సంఘాల నేతలు ధర్మారావు, వీరాస్వామి, జోగి కోదండరావు, వైకుంఠరావు, దానయ్య, గంగయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**పలాస, డిసెంబర్ 6(వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని 19వ వార్డు, సూదికొండ-అంబేద్కర్ నగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి కౌన్సిలర్ ప్రతినిధి శిష్టు గోపి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ, కొనారి ఆది, మోడిబోయిన దుర్గారావు, దళిత నాయకులు దుమ్ము రాజు, పినమింటి మల్లెమ్మ, ఆనంతు, పినమింటి దుర్గారావు, కాయ గోపి, బాదాపు వాణి, దూళి రాజేశ్వరి, తోట స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# అంబేడ్కరిజం ప్రపంచానికి ఆదర్శం



**పలాస, డిసెంబర్ 6(వార్త):** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ అని పలాస ఎమ్మెల్యే గౌత శిరీష, ఏపీ టీపీ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కాశీబుగ్గ బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబర్ 6ను "మహాపరినిర్వాణ దినం"గా జరుపుతారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానాయకుడిగా ఆయన చేసిన అమూల్యమైన సేవలు మరువలేనివని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో బడ్డ నాగరాజు, లోడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, గురుటి సూర్యనారాయణ, సప్పన వీను, కొరికాన శంకరరావు, డొక్కా శంకరరావు, సాసుమాన చంద్రమౌళి, దడియాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**మందస, డిసెంబర్ 6(వార్త):** అంబేద్కరిజం ప్రపంచానికి ఆదర్శమని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి మోహనరావు అన్నారు. శుక్రవారం ఆయన మందసలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన జీవితమే ఒక మహా గ్రంథమని, ఆయన రాసిన రాజ్యాంగం ప్రపంచాన్నే శాసిస్తుందన్నారు. ఏఎస్ఐ శేఖర్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడు అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగాన్ని యువత పూర్తిగా అభ్యసించాలన్నారు. మందస సర్పంచ్ ప్రతినిధి చెరుకుపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ ఆయన వల్లనే తానీ స్థితికి చేరుకున్నానన్నారు. మండలంలోని వి.వి.ఆర్.పురం, వి.జి.పురం, కొత్తపల్లి, సొండిపుడి, లొహారిబంద, సువర్ణపురం, హరిపురం, సిరిపురం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రుంకు అప్పారావు, కార్యదర్శి కాళిదాసు, రిటైర్డు లేబర్ ఆఫీసర్ వసంతరావు, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, డాక్టర్ జయరాం, దుర్యోధన, శంకర్, శాంతరావు తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మూలిపాడు పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గుసిరి వెంకటరావు, గ్రామ పెద్దలు ఆర్టీసీ రిటైర్డ్ సూపరింటెండెంట్ కలిగాన సూర్యనారాయణ, తెంబ మురళీకృష్ణ, కలిగిన భాస్కరరావు, కలిగాన దేవదాస్, కలిగాన సంజీవరావు, వెంకట్రావు, అచ్యుతరావు, నగిరి రవికుమార్ పాల్గొన్నారు. బహడపల్లి పంచాయతీలో కూడా అంబేద్కర్ వర్ధంతి జరిగింది. సర్పంచ్ ప్రతినిధి బొడ్డు ఉదయ్‌కుమార్, హైస్కూల్ హెచ్.ఎం.కృష్ణమూర్తి, సచివాలయం సెక్రటరీ మట్ట కూర్మారావు, సార రవికుమార్, జగదీశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





**వంగర, డిసెంబర్ 6(వార్త):** భారత రత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆదర్శనీయుడని ఎంపీపీ ఉత్తరావిల్లి సురేష్‌ముఖర్జీ కొనియాడారు. శుక్రవారం ఆయన వంగరలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు మరువలేనివన్నారు. విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో దళిత, పీడిత ప్రజలకు సమాన హక్కులు కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపిన అంబేద్కర్ సామాజిక విప్లవకారుడన్నారు. అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకొని మార్పు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి కడగల పారినాయుడు, వివేక్ మాస్టర్ మైండ్స్ ప్రిన్సిపాల్ బి.ఈశ్వరరావు, రిటైర్డ్ టీచర్ గొండేల సత్యం,పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

వంగరలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దళిత, బహుజన జేఏసీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు మజ్జి గణపతి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల గుండెల్లో అంబేద్కర్ చిరస్మరణీయుడని కొనియాడారు.

పట్టువర్ధనం గ్రామంలో మండల దళిత నాయకుడు వై.రాము, వీఆర్ఏ బంటు సూరయ్య, ఎండీయూ ఆపరేటర్ మజ్జి మహేష్, భుజంగరావు దొర, చెర్రీ, చిన్నారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత నేతలు, గంగులు, రాజారావు, మన్మధరావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో అంబేడ్కర్‌కు నివాళి

**శ్రీకాకుళం, డిసెంబర్ 6(వార్త):** బహుముఖ ప్రజ్ఞాశాలి డా.బి.ఆర్. అంబేద్కర్ అని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.షకీలా అన్నారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు అంబేడ్కర్ అన్నారు. ఆయనను యువత ఆదర్శంగా తీసుకొని మార్పు తీసుకురావాలని సూచించారు. దేశాభివృద్ధిలో ఆయన పాత్ర విస్మరించలేనిదన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో మనందరం పయనించడమే ఆ మహనీయుడికి మనమిచ్చే అసలైన నివాళని పేర్కొన్నారు. ఆయన నేటి యువతకు మార్గదర్శి అని, ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీడీ సీహెచ్ శ్రీనివాసరావు, ఏడీ కె.జాకబ్, ఐవీఎస్ ఆచార్య, పలువురు వైద్యులు, ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మహోన్నత వ్యక్తి.. అంబేడ్కర్



**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 6 (వార్త):** రాజ్యాంగ పితామహుడు డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే మహోన్నతమైన సర్వసత్తాక గణతంత్ర ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ శేషాద్రి, ఏఓ గోపీనాథ్, సిఐలు శ్రీనివాసరావు, నర్సింగరావు, ఇతర పోలీసు సిబ్బంది కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హోంగార్డుల సంక్షేమానికి .. ప్రాధాన్యం



* నీతి నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలి
* నూతనోత్తేజంతో మెరుగైన సేవలు అందించండి
* ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి
* ఘనంగా 62వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం







**శ్రీకాకుళం, డిసెంబర్6 (వార్త):** హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నామని, నీతి నిజాయితీ, అంకిత భావంతో పనిచేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆకాక్షించారు. నూతనోత్తేజంతో మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందించాలని కోరారు. శుక్రవారం ఎచ్చెర్ల జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో నిర్వహించిన 62వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పరేడ్ కమాండర్ హోంగార్డ్ శశిభూషణ్ జిల్లా ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైజింగ్ డే పరేడ్‌ను ఎస్పీ తిలకించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన హోంగార్డు అప్పలనాయుడు సతీమణి పి.భారతికి జిల్లా వ్యాప్తంగా ఉన్న హోంగార్డు విభాగం వారి ఒక రోజు గౌరవ వేతనం 4.50లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని జిల్లా ఎస్పీ అందశేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1962లో కొద్ది మందితో స్వచ్ఛంద సంస్థగా ఏర్పడిన హోంగార్డ్ ఆర్గనైజేషన్‌లో నేడు శ్రీకాకుళం జిల్లాలో 751 మంది మహిళా, పురుష హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. జిల్లాలో ఉన్న హోంగార్డులందరూ సివిల్, ఏఆర్ పోలీస్ సిబ్బంది కంటే తక్కువ ఏమి కాదని విధులు నిర్వర్తించడం గొప్ప విషయమన్నారు. హోంగార్డులు శాంతిభద్రతల పరిరక్షణలోను, ప్రకృతి వైపరీత్యాల్లోను, వీఐపీల బందోబస్తు విధుల్లోను హోంగార్డులు సమయపాలనతో విధులు నిర్వర్తించి మన్ననలను పొందుతున్నారని కొనియాడారు. హోంగార్డుల వైద్యానికి ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. వారికి ఉచిత ఆరోగ్య కార్డులు ఇప్పించేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. విధి నిర్వహణలో మరణించిన హోంగార్డులకు ప్రమాద బీమా కింద పది లక్షలు వరకు బీమా వర్తించేటట్లు చర్యలు తీసుకున్నామని తెలిపారు. హోంగార్డుల హెల్త్ ఇన్సూరెన్స్‌కు కొంత మొత్తాన్ని వెల్ఫేర్ ఫండ్ నుంచి చెల్లించి మూడు లక్షలు వరకు వైద్య ఖర్చులు భరించేలా చర్యలు చేపడతామన్నారు. ఈ సంవత్సరం కాలంలో రిటైర్మెంట్, మరణించిన పదిమంది హోంగార్డులకు ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రయోజనాలు వెల్ఫేర్ ఫండ్ తో పాటు హోంగార్డు ఒకరోజు గౌరవ వేతనం నగదు రూపంలో పెద్ద మొత్తంలో అందజేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ ఫలితాలు కనబరుస్తున్న హోంగార్డులకు ప్రోత్సాహకాలను అందిస్తామన్నారు. అనంతరం 35 సంవత్సరాలు సర్వీస్ కాలం పూర్తి చేసుకున్న కృష్ణవేణి, రాజు,కృష్ణమ్మలతో పాటు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అనురాధ, విశాలాక్షిలతో పాటు పలువురు హోంగార్డులను జిల్లా ఎస్పీ జ్ఞాపికాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీలు వివేకానంద, శేషాద్రి, ప్రసాదరావు, సిఐలు ఇమ్మాన్యువల్ రాజు, అవతారం, ఆర్ఐ నర్సింగరావు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, హోంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.





Printed and published and Owner by Shaik Sahid, printed at Chodari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Working Editor: Chowdari Pramod, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546